

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రైతుల సంక్షేమానికే కిసాన్ సమృద్ధి కేంద్రాలు : మాజీ మంత్రి బాబూమోహన్

**జోగిపేట, జులై27,ప్రభాతవార్త:** రైతుల సంక్షేమంకోసమే ప్రధానమంత్రి నరేంద్రమోడీ కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించి జాతికి అంకితం చేశారని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్రనాయకులు పి.బాబూ మోహన్ అన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ లోక్షా ఇరవైఐదు వేల కిసాన్ సమృద్ధి కేంద్రాలు ప్రారంభించారని తెలపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేయటంతోపాటుగా పలు రకాల సేవలను రైతులకు అందచేయటం జరుగుతుందని తెలిపారు. రైతేలకు అవసరమైన విత్తనాలు, యూరియా తదితరాలను సరఫరా చేసే కృషి విజ్ఞాన కేంద్రాలు వ్యవసాయ యూనివర్శిటీలకు అనుసంధానించబడ్డాయని, వీటికి కేంద్రప్రభుత్వమే లైసెన్సులు అందచేయటం జరిగిందన్నారు. వీటిపై పూర్తి అజమాయిషీ కేంద్ర ప్రభుత్వానికే ఉంటుందన్నారు. అందోలు నియోజకవర్గానికి కెవికేలుల 72 ఉన్నాయని తెలపారు. రైతుల అవసరాలను గుర్తించి మోడీ రైతుల అభివృద్ధికి ప్రత్యేకమై చర్యలు చేపడుతున్నారని, ఈ పథకం కింద పదమూడు విడతలలో 8.5 కోట్ల రైతులకు 2.40లక్షల కోట్లు రైతుల ఖాతాలలో వేయటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## మంత్రి హరీష్‌రావు టెలికాన్ఫరెన్స్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తత, సన్నద్ధతపై ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు, కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్ర వ్యాప్త పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అత్యవసర, అవసరమైన అదేశాల జారీ చేస్తున్నారని వాటిని అనసరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అదేశించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రాజెక్టులు, చెరువుల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వరద నీటితో రహదారులు చెడిపోవడం వలన ప్రజలకు ఇబ్బందులు వస్తాయని వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు రాకుండ చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుంచి ప్రజలను తరలించాలన్నారు. తాత్కాలిక క్యాంపులు, రిహాబిలిటేషన్-పునరావాస చర్యలు ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు.



రహదారి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

## రానున్న 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జులై27 ప్రభాతవార్త:** రానున్న 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. గురువారం అవుసులపల్లి వద్ద రామాయంపేట-మెదక్ రహదారి పనులను పరిశీలించారు. వర్షాలకు రహదారికి అంతరాయం కలగడంతో పైప్‌లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని అధికారులను ఆదేశించారు. మెదక్ మండలం నాయక్ చెరువు వరద ఉధృతిని పరిశీలించారు. చెరువు కట్ట తెగే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తగా ఉండి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మరో 24 గంటలు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదున జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తగా ఉండాలని ఆదేశించారు. వర్షాలకు చెరువులు, కుంటలకు, రోడ్లపైకి వరద వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తగా ఉండాలని తెలిపారు. ప్రజల సౌకర్యం కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం, ఫోన్ నెం.9391942254 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలోనూ కరెంట్ సమస్యలకు కంట్రోల్ రూం, ఫోన్ నెం.7901677782 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, మెదక్ మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్, తహశీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శృాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి జెడ్పీటీసీ గుడుబై..?
### -నేడో రేపో బీజేపీలో చేరిక?
### -ఇప్పటికే అనుచరులతో చర్చలు పూర్తి
### -ఎన్నికల సమయంలో పద్మకు ఎదురుదెబ్బ

**నిజాంపేట, జులై27 ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీకి స్వంత నేతలే జలకిఇస్తున్నారు. ఈ మేరకు నిజాంపేట మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ అధికార పార్టీకి గుడ్‌బై చెప్పి కాషాయ కండువా కప్పుకోనున్నారు. ఇప్పటికే తన అనుచరులతో చర్చలు జరిపి నేడో రేపో బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే స్థానిక ఎమ్మెల్యేకు నచ్చడం లేదని కొంత కాలంగా ఎమ్మెల్యేకు, జెడ్పీటీసీకి గ్యాప్ కొనసాగుతోంది. గతంలో నస్కల్ రోడ్డు నిర్మాణం కోసం తాను పాదయాత్ర చేసి సమస్యలపై నిలదీస్తే మండల వ్యాప్తంగా అధికార కార్యక్రమాలకు ఎమ్మెల్యే దూరం పెడుతున్నారని ఆరోపించారు. తాను ఉన్నత విద్యను అభ్యసించి విదేశాల్లో చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదులుకొని ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రతిపక్ష పార్టీలో చేరి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని ఆయన అన్నారు.

**బీజేపీ గూటికీ..**

ఇవాలో రేపో పంజా విజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీఈలో చేరే అవకాశం ఉందని, ఇప్పటికే ఆయన బీజేపీ ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిపారని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వరుసగా అధికార పార్టీ నేతలే రాజీనామాలు చేయడంతో మెదక్ నియోజకవర్గంలో రాజకీయాలను రసవత్తంగా మారనున్నాయి.

## పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు
### మత్తళ్ళ, కల్వర్టుల నుండి భారీగా ప్రవహిస్తున్న నీరు
### తెగిపోయిన జనగామ-సిద్ధిపేట జాతీయ రహదారి



భారి వరదకు తొగిపోయిన జనగామ-సిద్దిపేట రహదారి

**చేర్యాల,జులై 27, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్రఇబ్బంది లేదుర్కొంటున్నారు. పలు చోట్ల మత్తళ్ళు, కల్వర్టుల నుండి భారిగా నీరు ప్రవహిస్తుండటంతో ఎక్కడికక్కడే రాకపోకలు నిలిచిపో యాయి. అనేక చోట్ల రోడ్లు దెబ్బతినడంతో పాటు సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వీరన్నపేట స్టేజ్ వద్ద వరద ప్రవాహానికి తట్టుకోలేక ఏకంగా జాతీయ రహదారి తెగి పోయింది. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అలాగే మండలంలోని కడవేర్గు గ్రామం నుండి పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేటకు వెళ్ళె కల్వర్టు, ముస్త్యాల నుండి మద్దూరు, రాంపూర్ నుండి నర్సాయపల్లి గ్రామాల కల్వర్టుల వద్ద నుండి నీరు భారిగ ప్రవహిస్తుండటంతో కొన్ని చోట్ల పోలీసులు, మరి కొన్ని చోట్ల గ్రా మస్థులు ముళ్ళకంచెలు అడ్డుపెట్టి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. చేర్యాల మున్సిపాలిటి పరిధిలో ఉన్నా కొన్ని పాత ఇండ్లతో పాటు వీరన్నపేట, ఆయా గ్రామాల్లో పాత పెంకుటిండ్లు నేలమట్టమయ్యాయి. సంబంధిత అధికారులు కూలిపోయిన ఇండ్లను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.



రాంపూర్-నర్సాయపల్లికి నీరు ప్రవహిస్తుండటంతో ముళ్ళకంచెలు అడ్డు వేస్తున్న సర్పంచ్ దినేష్

# జలదిగ్బంధంలో హుస్నాబాద్

**ఏకదాటిగా కురుస్తున్న వర్షాలు..పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు**
**అలుగు పారుతున్న ఎల్లమ్మ చెరువు..హుస్నాబాద్‌కు రాకపోకలు పిలిపివేత**




హుస్నాబాద్ ప్రధాన రహదారిపై స్టాపర్లు పెట్టి రాకపోకలు నిలిపివేసిన పోలీసులు

**హుస్నాబాద్,జులై28,ప్రభాతవార్త :** గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు హుస్నాబాద్ జలదిగ్బంధం అయింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కు వాగులు వంకలు పొంగి పొర్లుతూ ఎక్కడ చూసినా జలమ యమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి.నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండల కేంద్రాలలోని చెరువులు కుంటలతో పాటు హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సైతం పెద్ద ఎత్తున అలుగు పారుతుంది.చాలా చోట్ల పంట పొలాలు మునిగి పోయాయి.కోహెడ మండలంలోని బస్వాపూర్ మోయతుమ్మెద వాగు ఉధృత్తంగా ప్రవహిస్తూ బ్రిడ్జిపై పొంగిపొర్లుతుండడంతో సిద్దిపేట నుండి హన్మకొండకు రాకపోకలు నిలిచిపోయాయి. మోయతుమ్మెద వాగు పొంగిపొర్లుతుండడంతో అటు వైపు ఎవరూ వెల్లకుండా పోలీసులు స్టాపర్లు పెట్టి బందోబస్తు నిర వ్హిస్తుండగా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు సైతం భారీగా అలుగు పారుతుండడంతో మాలపల్లి, గౌరవెల్లి, రామవరం గ్రామాలకు వెల్లే దారిని మూసివేశారు. మండలంలోని పందిల్ల బ్రిడ్జిపై నుండి సైతం వరద ఉధృత్తంగా ప్రవహిస్తుండడంతో పందిల్ల నుండి హుస్నా బాద్‌కుకు సైతం రాకపోకలు నిలిపివేశారు.అంతేకాకుండా మండలం లోని పొట్లపల్లి వాగు పొంగిపొర్లుతూ బ్రిడ్జిపై వరద ప్రవాహం ఎక్కువ ఉండడడంతో పొట్లపల్లి నుండి సైతం హుస్నాబాద్‌కు కాకపోకలు నిలిచిపోగా హుస్నాబాద్ పూర్తిగా జలదిగ్బందం అయింది. హుస్నాబాద్ బస్టాండ్‌తో పాటు ప్రధాన రహదారిపై సైతం వర్షపు నీరు పొం గిపొర్లుతూ ఇండ్లు,కిరాణా షాపుల్లోకి నీరు వెల్లి ప్రజలు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా నష్టపోయారు. పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళా శాల బిల్డింగ్‌లో సైతం పూర్తిగా నీరు చేరి యాజమాన్యం తీవ్రంగా నష్టపోయినట్లు తెలు స్తోంది. హుస్నాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా 186.6 సెంటీమీటర్ల వర్షాపాతం నమో దైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా వర్షాల వల్ల హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సమాచారాన్ని అందిచాలని హుస్నాబాద్ మున్సిపాలిటీ కంట్రోల్ హెల్ప్‌లైన్ నంబర్ 7337347610కు అందించాలని మున్సిపాల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,కమిషనర్ రాజశేఖర్‌లు తెలుపుతు న్నారు.

**శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండొద్దు**

శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ప్రజలు ఉండవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.గురువారం రోజున పట్టణంలోని గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకి పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మత్తడితో పాటు పట్టణంలో కూలిపోయిన ఇండ్లు ప్రధాన రహాదారిపై ఉన్న దుకాణాదారుల,నివాస గృహాల్లోకి నీరు చేరగా వారి ఇండ్లు, దుకాణాలు, శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారిని ఆ ఇండ్ల నుండి సురక్షిత ప్రాంతాలకు వెల్లాలని సూచించారు.ఇ ండ్లు కూలిన వారికి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించేందకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కమిషనర్ రాజశేఖర్ ,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,ఎండి అయూబ్ పాల్గొన్నారు.

**పందిల్ల వాగును పిరిశీలించిన ఎంపిపి**

హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు భారీగా మత్తడి పడుతుండడంతో మండలంలోని పందిల్ల గ్రామం నుండి హుస్నాబాద్‌కు వచ్చే ప్రధాన రహాదారిపై ఉన్న బ్రిడ్జిపై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద తీరును ఎంపిపి లకావత్ మానససుభాష్ పరిశీలించారు.వరద ఉధృతి ఎక్కువ ఉండడంతో అటు వైపుగా ఎవరు వెల్లి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని గ్రామస్థులకు తెలిపారు. వాగును సందర్శించిన వారిలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ ఉన్నారు.

అక్కన్నపేట మండలంలోని కపూర్‌నాయక్‌తండాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గురువారం రోజున కూలిపోయిన ఇండ్లను ఆ గ్రామ సర్పంచ్ సంతోష్‌నాయక్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## మెదక్‌లో పర్యటించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, జులై27 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేని వర్షం.. అడుగు బయటకు వేయలని పరిస్థితి. అయినప్పటికీ ప్రజల క్షేమమే ధ్యేయంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వర్షం కారణంగా ప్రజల ఇబ్బందులను తెలుసుకునేందుకు సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గ కేంద్రమైన మెదక్‌లోనే బస చేసి ప్రజల ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, కార్యక్తల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. గురువారం వర్షం నీటితో జలమయమైన మెదక్ పట్టణంలోని సాయినగర్, ఆటోనగర్, వెంకట్రావ్‌నగర్ కాలనీతో పాటు పలు కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి వర్షంలోనే పర్యటించారు. సాయినగర్‌లో ఓపెన్ ప్లాట్‌లో ఉన్న నీటి నిల్వలు మురికి నీరుగా మారకుండా బయటకు వెళ్లేలా చర్యలు తీసు కోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఫ్లాట్‌ల యజమానులకు నోటీసులు జారీ చేసి మట్టి నింపించాలని సూచించారు. లేకుంటే మున్సిపల్ ఆధ్వర్యంలో ఓపెన్ ఫ్లాట్‌లలో మొక్కలు నాటాలని తెలిపారు. అంతర్గత, ప్రధాన రహదారులపై వర్షం నీరు నిలవకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

**కూలిన ఇళ్ల పరిశీలన..**

మెదక్ పట్టణంలోని మిలిట్రీ కాలనీలో కూలి ఇల్లును ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదంలో ఓ మహిళ గాయపడగా హాస్పిటల్‌కు తరలించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గోల్కొండ వీధి, మార్కెట్ యార్డు వెనకాల ఇండ్లను పరిశీలించారు. వర్షం నీరు ఇళ్లలోకి రావడంతో గోల్కొండ వీధిలో ఉన్న స్థానికులను ప్రభుత్వ పాఠశాలలోకి తరలించి వారికి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమీషనర్ జానకిరాంసాగర్, డీఈ మహేష్, కౌన్సిర్లు సమీయోద్దీన్, సులోచన ప్రభురెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు రాగి అశోక్, జుబేర్ తదితరులు ఉన్నారు.

# అందోల్ రహదారులు నరకానికి మార్గాలు

**- నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారే కరువు**
**- ఎమ్మెల్యే సొంత గ్రామానికి వెళ్లే రహదారికి మరమ్మత్తులు లేని వైనం**
**- రోడ్ల అభివృద్ధిలో విఫలం**



బీదర్ రహదారి గుంతల మయంగా ఉండడంతో ప్రమాదాలకు గురైన లారీలు



బురద మయంగా బూత్కుర్ రహదారి

**సంగారెడ్డి బ్యూరో, జులై 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర హైవేలతో పాటు అన్ని నియోజకవర్గాల్లోనరహదారులను పూర్తి స్థాయిలో విస్తరించడమే కాకుండా ప్రయాణికుల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెబుతొంది. కాగా సంగారెడ్డి జిల్లాలోని అందోల్ నియోజకవర్గం రహదారులు నరకానికి కేరాఫ్ మార్గాలుగా మారాయి. నియోజక వర్గ కేంద్రమైన అందోల్ జోగిపేటతో పాటు ప్రధాన హైవై ఉన్న చౌటకూర్ మినహహిస్తే నియోజకవర్గంలో రహదారులుగుంతల మాయంగా మారి ఎమ్మెల్యే తీరును వెక్కిరిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో ఎక్కడ రహదారులు అక్కడే మరమ్మత్తులు చేయక పోవడంతో గుంత మాయంగా మారి ప్రధాన రహదారుల పై చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి. అత్యవసరాలకు సైతం వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేసిన బిటి రోడ్ల గుంతలుగా మారడంతో తరుచు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కనీసం రోడ్ల మరమ్మత్తులు చేయక పోగా తట్టెడు మట్టికుడా గుంతల్లోన పోసిన నాథుడు లేదని వాహన చోదకులు, ఆయా గ్రామాలు ప్రజలు మండి పడుతున్నారు. రహదారుల పనితీరుపై ప్రజలు స్పందిస్తూ స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలపై ఉన్న చిత్తశుద్ధి ఇదని అర్థమవుతుందన్నారు. అల్లాదుర్గం మండలం మెటల్‌కుంట నుండి వట్‌పల్లి మీదుగా మహిబాత్‌పూర్, రాయికోడ్ మీదుగా బీదర్‌కు ఉన్న రహదారిలో వెళ్తే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లల్సిన పరిస్థితి దాపురించింది. ఇది ఎక్కడో మారు మూల ప్రాంతంలో కాదు అందోల్ ఎమ్మెల్యే సొంత గ్రామానికి పోతుల బొగుడకు వెళ్లే రహదారి పరిస్థితినే చక్కబెట్టక పోతే ఇక మారు మూల ప్రాంతాల పరిస్థితి ఎంటని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే గ్రామానికి కూత పెటుదూరంలో ఉన్న బూత్కుర్ గ్రామానికి వెళ్లలంటే నరకప్రాయంగా ఉంది. ఉరి బయటకు వెళ్లలన్న, రావాలన్న ద్విచక్రవాహనదారులు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. టేక్మాల్ నుండి ఎల్లుపేటకు వెళ్లే రహదారి పూర్తిగా ఆధ్వాన్నంగా మారింది. నార్సింగ్ నుండి పెద్దశంకరంపేటకు వెళ్లదంమంటే ఎల్లుపేట నుండి బొడగట్టు వరకు రహదారి నిర్మాణం మధ్యలో నిలిపి వేయదంతో రోడ్డు గుంతలు ఏర్పడి చెరువు, కుంటలను తలపిస్తున్నాయి. రేగోడ్, మునిపల్లి, వట్‌పల్లి, పుల్‌కల్, రాయికోడ్ మండలాల్లోనరహదారులన్ని ఆధ్వన్నంగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పటాన్ చెరు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు పుత్రశోకం

**- ఎమ్మెల్యే తనయుడు గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి మృతి**
**- శోకసంద్రమైన పటాన్ చెరు... నివాళులర్పించిన మంత్రులు**
**- ఎమ్మెల్యే సొంత స్థలంలో అంత్యక్రియలు**



విష్ణువర్ధన్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు

**పటాన్ చెరు, జులై 27, ప్రభాతవార్త:** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పుత్ర శోకంలో మునిగిపోయ్యారు. అనారోగ్యంతో ఎమ్మెల్యే పెద్ద కుమారుడు గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి (35) గురువారం ఉదయం హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో మృతి చెందాడు. కుమారుడి మరణంతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితోపాటు కుటుంబ సభ్యుల రోదనలు అందరిని తీవ్రంగా కలచి వేశాయి. ఆయన మృతితో పటాన్‌చెరులో తీవ్ర విషా దఛాయలు నెలకొన్నాయి. అందిరితో కలిసి మెలిసి ఉంటూ ఆప్యాయంగా పలకరించే విష్ణు వర్ధన్‌రెడ్డి మరణవార్తతో సన్నిహితులు, సే ్నహితులు, బంధుమిత్రులు కన్నీరు పెట్టు కున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రజలు దుఖసాగరంలో మునిగిపోయారు. మృ తుడికి భార్య కిరణ్మయితో పాటు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. అలాగే సాయం త్రం నాలుగు గంటలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సంబంధించిన సొంత స్థలం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ పక్కన అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు గూడెం విష్ణు వర్ధన్‌రెడ్డి తండ్రి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్థివదేహానికి చితి అంటించారు. అత్య క్రియల్లో రాష్ట్ర మంత్రులు మహమ్మూద్ అలీ, తన్నీరు హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభా కర్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సునీతలక్ష్మారెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్,జిల్లా ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, క్రాంతి కిరణ్, మదన్‌రెడ్డి, మణిక్‌రావు, జల్లా కలెక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్, మాజీ ఎమ్మె ల్యేలు చింత ప్రభాకర్, కుర్ర సత్యనారాయణ, నియోజవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,అధికారులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.



కుమారుడికి మృతదేహానికి దహన సంస్కారాలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



అంత్యక్రియలకు హాజరైన మంత్రులు,ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు



కెవికేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రసంగాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు, రైతులు

## ప్రధాన మంత్రి ప్రసంగం వీక్షణ

**జహీరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** మండలంలోని దిడిగి గ్రామ శివారులోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి రాజస్థాన్‌లోని శిఖర్ సభలో చేసిన ప్రసంగాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు, రైతులు వీక్షించారు. కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డిలు హాజరై మోడి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడి రాజస్థాన్ నుంచి దేశ వ్యాప్తంగా 1లక్ష 25వేల కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారన్నారు. 14వ కిసాన్ సన్మానిధి ద్వార 8.5 కోట్ల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి 17వేల 5వందల కోట్లకు పైగా డబ్బులను బదిలీ చేయడం జరిగిందన్నారు. యూరియా గోల్డ్-సల్ఫర్ పూతతోకూడిన యూరియా ప్రారంభించారన్నారు. డిజిటలన కామర్స్ కోసం ఓఎన్‌డిసిలో 16వందలకుపైగా ఎఫ్‌పిఓస్ లా ఆన్ బోర్డింగ్ జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. ఫసల్ భీమా ద్వార పంటలు అతివృష్టి, అనావృష్టికి పాడయిన పంటలకు భీమా వర్తింప చేశారన్నారు. రైతులు పండించే పంటలను మార్కెట్‌కు అనుగుణంగా ధరలను ఇస్తూ రైతులను ఆదుకుంటోందన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ స్నేహ, రమేష్, బిజెపి యప్‌పిఓ రాష్ట్ర కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచందర్ రాజనర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, హనుమంత్‌రెడ్డి, అసెంబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, కిసాన్‌మోర్చా, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌పాటిల్, అశోక్, మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, జగన్నాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సిద్దయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా బిజెపి

**చిన్నశంకరంపేట,జులై 27, ప్రభాతవార్త:** ప్రధాని మోడి రైతు సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేయడం హర్షించదగ్గ విషయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధి చందంపేటలో రైతు సమృద్ధి కేంద్రంలో ఆయన మాట్లాడారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, సబ్సిడి ద్వారా మందులను సైతం అందిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 25వేల రైతు సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేయడం చిన్నవిషయమేమి కాదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు, నాయకులు దశరథం, కరుణాకర్, శ్రీను, నరేష్ తదితరులున్నారు.



ప్రధాని మోడీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న దృశ్యం



మాల్కపూర్ రహదారిపై ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న ఎస్ఐ

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై రమేష్

**టేక్మాల్, జులై 27, ప్రభాతవార్త:** అత్యవసరమైతెనే భయటకు వెల్లాలని లేదంటే ఇళ్లనుండి బయటకు వెళ్లవద్దని టేక్మాల్ ఎస్ఐ రమేష్ అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టేక్మాల్ మీదుగా జోగిపేట్ వెళ్లే రహదారిపై గుండు వాగు ప్రహహిస్తుంది, ధనూర నుండి మల్కాపూర్, కుసంగి గ్రామాలకు వంతనపై నుంచి వాగు వస్తుందని, వాగులు వంకలు, చెరువులు,కుంటలు నిండి పొర్లుతున్నాయని రహదారుల్లోనతీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఎవరు కుడ బయటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. పాత ఇండ్లలో నివాసం ఉండకుడదని హెచ్చరించారు.రహదారులపై నీళ్లు పారుతున్న సమయంలో ఎవరు కూడ రోడ్డుదాటే ప్రయత్నం చేయకుడదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూడాలన్నారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు వస్తున్నాయని విద్యుత్ స్థాంబాల, చెట్ల వద్ద ఉండకుదన్నారు. అనవసరంగా బయటకు ప్రమాదలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. అందరు అప్రమత్తంగా ఉండాలనితగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

## ఈవిఎంలో ఓటు వేసే విధానంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

**హుస్నాబాద్, జూలై28, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి,గాంధీనగర్ గ్రామాలలో మంగళవారం రోజున ఆయా గ్రా మాల ప్రజలకు హుస్నాబాద్ గిరిదావర్ సుహాని ఆధ్వర్యంలో ఈవిఎం మిషన్ల పని తీరుతో పాటు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశాలు మేరక హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించడం జరుగుతుం దన్నారు.జూనియర్ అసిస్టెంట్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు నిత్యావసర సరుకులు

**హుస్నాబాద్, జూలై28, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పలు వార్డుల్లో గత వారం రోజులుగా కురుస్తున్న వరా లకు దెబ్బ తిన్న ఇండ్లతో పాటు ఇండ్లలోకి వరద నీరు ఇంట్లో చేరిన బాదితులకు సామా జిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి గురువారం రోజున వారి ఇండ్ల ను సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్బంగా వారికి నిత్య వసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యు వసేన సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అందోలు యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు

**జోగిపేట, జులై27, ప్రభాతవార్త:** అందోలు శాసన సభ్యులు చంటి క్రాంతికిరన్ నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా సందర్బంగా దరఖాస్తు చేసుకున్న పలువురు జోగిపేట యువకులకు గురువారంనాడు లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ పొందారు. ఈ మేళాకు భారీ స్పందన వచ్చింది. నియోజవకర్గంలోని యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే నిమిత్తం క్యాంపు కార్యాలయంలో తమ దరఖాస్తులు అందచేశారు. వీరికి సంబంధించిన లైసెన్సు ఫీజును ఎమ్మెల్యే భరిస్తున్నారు. నియోజకవర్గంలో డ్రైవింగ్ వచ్చి, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ తమ డ్రైవింగ్ లైసెన్స్ అందేందుకు కృషి ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్టు అందోలు బిఆర్ఎస్ మీడియా సెక్రెటరీ చాపల వెంకటేశం తెలిపారు.

## చెరువుల వద్ద ప్రమాదాలకు అవకాశం ఇవ్వొద్దు

**మండల ప్రత్యేకాధికారి గీత**



వర్షాలతో నిండిన చెరువులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి గీత

**జోగిపేట, జులై27, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా సమృద్ధిగా కురుస్తున్న వర్షాలతో మండలంలో దాదాపు అన్ని చెరువుల, కుంటలు నీటితో నిండుకుండలా ఉన్నాయని, ఈ తరుణంలో చెరువుల వద్ద ఎలాంటి ప్రమదాలు జరగకుండా పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి గీత సూచించారు. గురువారం నాడు మండల పరిధిలోని డాకూరు, నాదులాపూర్, అన్నాసాగర్, అందోలు చెరువులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ చెరువుల్లోకి చేపలు పట్టేందుకు ఎవరినీ వెల్లనీయొద్దని హెచ్చరించారు. అలాగే నీళ్ల మరీ ఎక్కువగా ఉన్నందున చెరువు కట్టలు, తూములను పరిశీలిస్తుండాలని, ఏమైనా బుంగలు పడటం, లీకేజీలు లాంటివి ఉంటే వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్బంగా ఆమె వెంబడి తహశీల్దారు వెంకటేశం,ఎంపిడివో సత్యనారాయణ ఉన్నారు.

## రైతులకు అన్ని రకాల సేవలను అందించడానికి కిసాన్ సేవా కేంద్రాలు

**-మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్**

**పెద్దశంకరంపేట, జులై27 ప్రభాతవార్త:** రైతులకు కావలసిన అన్ని రకాల సేవలను ఒకే చోట అందించడానికి కేంద్ర ప్రభుత్వం కిసాన్ సేవా కేంద్రాలను ప్రారంభించినట్లు మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా 2.8 లక్షల కిసాన్ సేవా కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయనుండగా తొలి దశలో గురువారం 1.25 లక్షల కిసాన్ సేవా కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని గ్రోమోర్ సెంటర్‌లో టీవీ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగాన్ని మండల బీజేపీ నాయకులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, దమ్ము సాయిలు, బుగుడాల కృష్ణ పాల్గొన్నారు.

### వర్షానికి కూలిన ఇళ్లను సందర్శించిన సర్పంచ్

**మర్కుక్, జులై 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలకేంద్రం మర్కుక్, శివారు వెంకటాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో పెంకుటిళ్ళు పాక్షికంగా దెబ్బ తినగా మరికొన్ని కూలిపోయాయి. మర్కుక్‌లో ములకలపల్లి మల్లమ్మ, సిద్ది కొండయ్య, కర్రోళ్ళ యాదయ్య, నర్సయ్య, యూసుఫ్‌ఖాన్‌పల్లిలో కొమ్ముల లక్ష్మి, శివారువెంకటాపూర్‌లో మరొకరి ఇల్లు కూలిపోగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు భాస్కర్, గడ్డం ప్రసాద్, మంజులనర్సింలు గురువారం సందర్శించి కూలిన ఇళ్ళను పరిశీలించారు.

# అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నివాళులర్పిస్తున్న దృశ్యం

**చేర్యాల, జూలై 27, ప్రభాతవార్త :** అబ్దుల్ కలాం 8వ వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో చేర్యాల మండలం నాగపురి గ్రామపంచాయతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అబ్దుల్ కలాం సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బండకింది కర్ణాకర్ పాల్గొని మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మర్చిపోలేమని, దేశ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సేవా సంస్థ ఉపాధ్యక్షులు గడ్డల మహిపాల్, ఉపసర్పంచ్ ప్రజ్ఞాపూర్ ఎల్లేశం, మాజీ వైస్ ఎంపిపి కుందారపు రాములు, సంస్థ ప్రతినిధులు గూడెపు మహేష్, నాగపురి సత్యనారాయణ, బండకింది నర్సింహులు, తుమ్మ వెంకటేశం పాల్గొన్నారు.

**బొడ్మట్‌పల్లిలో ..**

**టేక్మాల్, జులై 27, ప్రభాతవార్త:** 11వ భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీ య అబ్దుల్ కలాం 8వ వర్ధంతిని టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మ ట్‌పల్లి గ్రామంలో ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిపారు. ఈ సం దర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. లీడ్ ఇండియా మాస్టర్ ట్రైనర్ కోటంగారి శంకరయ్య మాట్లా డుతూ భారత క్షిపణీ పీతామహుడిగా.. శాస్త్రవేత్తగా ఉన్న స్థాయి నుండి ఉన్నతాస్థాయికి ఎదిగిన వ్యక్తిగా అబ్దుల్‌కలాం చేసిన సేవలు మరువలేనివన్నారు. లక్ష్యం పెట్టుకున్న యువశక్తిని ప్రపచంలో ఏశక్తి అపలేదన్నారు. యువశక్తే దేశ శక్తి అని వారు అభివర్ణించారు. దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా యువత అభివృద్ధి చెందాలి. ఆయ న ఆశయ సాధనకు అందరు కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వీరభద్రాలయ ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్, ప్రధానోపాద్యాయులు ధనుంజయ, గ్రామ నాయకులు రాజేశ్వర్‌గౌడ్, ఈశ్వరప్ప, మొగులయ్య, పండరీ, జమీర్,భూషణం, అబ్బాస్, నజీర్, శంకరయ్య, సాయిలు, సురేష్‌లున్నారు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం




వరద ప్రవహిస్తున్న రహదారిపై బారికేట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## వర్షాలతో రాకపోకలకు అంతరాయం

**-పోతంశెట్టిపల్లి, కొంగోడ్ గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**

**కొల్చారం, జులై27 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. బుధవారం అర్థరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో కొల్చారం మండలంలోని వనదుర్గా ప్రాజెక్టుతో పాటు పోతంశెట్టిపల్లి చౌరస్తా జాతీయ రహదారి నుంచి పోతంశెట్టిపల్లి గ్రామానికి వెళ్లే జూలగుట్ల వాగు నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా కొంగోడ్ గ్రామం నుండి జానకంపల్లి వెళ్లే రోడ్డుపై వాగు వరద నీరు ప్రవహిస్తుండటంతో అక్కడ కూడా రాకపోకలు నిలిచిపోయాయి. మండల ఇంచార్జి తహశీల్దార్ కిషోర్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో కృష్ణవేణి, కొంగోడ్ సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్‌లు ప్రమాద స్థలాలను సందర్శించి ప్రజలు ఎవరూ రాకుండా బారికేట్లు ఏర్పాటు చేయించారు. అలాగే వనదుర్గా ప్రాజెక్టు వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అటువైపు ఎవరూ వెళ్లకుండా కొల్చారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రమాద ఘంటికల విషయాలను తెలుసుకున్న మండల అధికార యంత్రాంగం ప్రమాద స్థలాల వద్దకు చేరుకొని వాహనాలు, ప్రజలను ఎక్కడికక్కడ నిలిపివేసి అప్రమత్తం చేశారు. వరద నీరు తగ్గేంత వరకు ప్రజలు ఎక్కడికి వెళ్లకూడదని తెలిపారు. గత వారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో మంజీరా పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా యువకులు సెల్ఫీ ఫోటోల కోసం ప్రమాద ఘంటికల వద్దకు వెళ్లకూడదన్నారు. అకాల వర్షాల కారణంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సహాయం తీసుకోవాలని తెలిపారు.

## ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

**కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి**



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి

**రామాయంపేట, జులై 27, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం భారతీయ జనతా పార్టీ రామాయంపేట పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారరు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఉదయం 11 గంటలకు దేశ ప్రజలను ఉద్దేశించి మట్లాడగా ఈ ప్రసంగాన్ని రామాయంపేట పట్టణంలోని ఫర్టిలైజర్ సెంటర్లలో బిజెపి నాయకులు, రైతులతో ప్రధాన మంత్రి ప్రసంగాన్ని డిజిటల్ మాధ్యమాల ద్వారా వీక్షించారు. నరేంద్రమోడి ప్రభుత్వం సమృద్ధి కేంద్రాల ద్వారా రైతులకు చేకూరుతున్న లబ్ధి 1.25వేల పిఎమ్‌కేఎస్‌కే కేంద్రాలను జాతికి అంకితం చేశారని తెలిపారు. ప్రధాన మంత్రి కిసాన్ సన్ నిధి 14వ విడుత నిధుల విడుదల, యూరియా గోల్డ్ సల్ఫర్ కోటెడ్ యూరియా ఎరవుల ఆవిష్కరణ, డిజిటల్ ఫ్లాట్‌ఫాం ద్వారా 1600 ఎఫ్‌పివోలను ఓఎన్‌డిసితో అనుసందానం చేయడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలలో రైతులకు ఎరవులను కేంద్ర ప్రభుత్వం రైతు లబ్ధి పొందే విధంగా చేస్తుందని, తక్కువ ఖర్చుతో ఎరవులపై సబ్సిడీని కేంద్రం భరిస్తూ రైతుల, తెలంగాణ రైతులకు ప్రతి ఎకరానికి 18632 రుపాయలను కేంద్రం భరిస్తుందన్నారు. కిసాన్ యోజన పెట్టుబడి కింద సాయం 6000 రుపాయలను కేంద్రం బరిస్తుందని, ఈ రెండు కలిపితే ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి ఒక రైతుకు 24632 రుపాయల ప్రయోజనం రైతులకు చేకూరుతుందని ప్రధానమంత్రి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన, ఎరువులపై సబ్సిడీ, కిసాన్ క్రెడిట్ కార్డులు, సాయిల్ టెస్ట్ కార్డులు, కృషి సించాయ్ యోజన ద్వారా వ్యవసాయ పనిముట్ల పంపిణీ అన్ని రకాల పంటలపై మద్దతు ధర ఇస్తున్న ప్రభుత్వం కేవలం నరెంద్ర మోడి కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎక కాలంలో రుణమాఫీ చేస్తామని మాటిచ్చి చేయలేదని, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలను అమలు చేయకుండా రైతు బంధుతో ఇచ్చే డబ్బులు ఎ మాత్రం పెట్టుబడులకు సరిపోదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు అకాల వర్షాలతో పంట నష్టపోయిన గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, కిసాన్ మోర్చ అధ్యక్షులు సంగయ్య, సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శి దిలిప్‌కుమార్, నరేందర్, నవీన్, ఒబిసి మోర్చ కార్తిక్, దయానందరెడ్డి, రమేష్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే హనుమంతరావు పరామర్శ

**రామాయంపేట, జూలై 27, ప్రభాతవార్త:**

రామాయంపేట మండలం ఆర్ వెంకటాపురం గ్రామానికి చెందిన ఎమ్ఎస్ఎస్‌వో సభ్యుడు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి చిన్న నాన్న కుమారుడు వెంకుగారి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం నాడు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతి చెందిన శ్రీనివాస్ రెడ్డకి ఒక కూతరు, కుమారుడు ఉన్నారు. వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, వెంకు గారి రాంరెడ్డి, వెంకుగారి మధుసుధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సిద్దిరాం రెడ్డి, జితేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మంగళి కిషన్, ఎల్లం శ్రీకాంత్ సాగర్, చింటు, గుమ్ముల అజయ్, బన్సీ రాథోడ్, శ్రీకాంత్, సాగర్ పాల్గొన్నారు.

## కాశీపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం

**కంది, జులై 27, ప్రభాతవార్త:** మండలంలోని కాశీపూర్‌కు చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు ఇంద్రకరణ్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మహబూబ్ అలీ (43) ఈ నెల 23వ తారీఖున రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పా పెట్టకుండా వెళ్లిపోయాడన్నారు. రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకి కానరాలేదన్నారు. అదృశ్యమైన మహబూబ్ అలీ భార్య ఫాతిమా బేగం ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.



వరి నాట్లను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి రాజేష్‌కుమార్

## భారీ వర్షాలతో రైతులు ఖరీఫ్ సాగులో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

**-మండల వ్యవసాయాధికారి రాజేష్‌కుమార్**

**అల్లాదుర్గం, జులై27 ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు ఖరీఫ్ సాగులో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అల్లాదుర్గం మండల వ్యవసాయాధికారి జె. రాజేష్‌కుమార్ అన్నారు. గురువారం అల్లాదుర్గంలో రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలాల్లో, ప్రతి మొక్కల మధ్య నీరు నిలవకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షాల వలన పత్తి పసుపు రంగులోకి మారే అవకాశం ఉందన్నారు. దీని అధిగమించడానికి మొక్క వయస్సును బట్టి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని, అదేవిధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులు మొక్కలు ఐదు సెంటీఈమటర్ల దూరంలో వేసుకోవాలన్నారు. అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్లు తెగులు సోకడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లొరైడ్ లేదా ఒక గ్రామ్ కార్బండిజమ్ లీటర్ నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై వారం వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలన్నారు. వర్షాలు నిలిచిన తరువాత పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19, 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్కలపై పిచికారీ చేయాలనీ, వర్షాలు పూర్తిగా నిలచిన తరువాత అదనపు మొతాదుగా ఎకరాకు 20-25 కిలోల యూరియా, 15 నుండి 20 కిలో మూరేట్ ఆఫ్ పొటాష్‌ను అందజేయాలన్నారు. వర్షాలకు వరి నాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు అయితే ఆ పొలాలను దమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తుకోవాలని, చల్లటి వాతావరణంలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని, దీని నివారణకు ట్రైసైక్లోజోల్, మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కూలి పోయే ఇండ్ల నుండి ప్రజలను దూరంగా ఉంచే చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రమేశ్**

**నర్సాపూర్, జులై 27.ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నర్సాపూర్ పట్టణంలో కూలీపోయే స్థితిలో ఉన్న ఇండ్లకు ప్రజలను దూరంగా ఉండే విదంగా తగు చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిదిలో జరుగుతన్న వివిద అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.రమేశ్ మున్సిఫల్ అధికారులకు సూచించారు. గురువారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతనలో పాలక వర్గ సభ్యులతో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రమేశ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపధ్యంలో పట్టణంలోని కూలీపోయు స్థితిలో ఉన్న ఇండ్లను ప్రజలను దూరంగా ఉంచేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిదంగా రిస్క్యూటీం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుండి వచ్చె పిర్యాధులను సత్వరమే పరిష్కరించేందుకు తగు సూచనలు చేయడం జరిగింది. అనంతరం నర్సాపూర్ రాయరావు చెరువు అలుగు ఉధృతంగా పారుతున్నందున జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సస్థలు) రమేశ్ రాయరావు చెరువును సందర్శించారు. రాయరావు చెరువు అలుగు పారుతున్నదున పర్యాటకుల తాకిడి దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సస్థలు) రమేశ్ సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, కౌన్సిలర్‌లు అశోక్‌గౌడన, బుచ్చేష్‌యాదవ్, గోడ రాజెందర్, సంగసాని సురేశ్, లతారమేశ్‌యాదవ్, ఎరుకలి యాదగిరి, ఇస్రత్ పాతీమా, పంబళ్ళ రాంచందర్, సునీతాబాల్‌రెడ్డి, లక్ష్మినాగేవ్, పంబళ్ళ లితబిక్షపతి, మున్సిఫలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

**నర్సాపూర్, జులై 27.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెలిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపధ్యంలో నర్సాపూర్ మున్సిఫాలిటీ పరిధిలోని వివిద వార్డులో గురువారం నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ పర్యటించి లోతట్టు ప్రాంతాలను ఆయన పలువురి కౌన్సిలర్‌లతో కలిసి పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తక్షణమే తొలిగించే చర్యలు చేపట్టడం జరిగింది. ప్రజలు మురికి కాలువలకు, నీటి గుంతలకు, విధ్యుత్ స్తంబాలకు దూరంగా ఉండాలన్నారు. వృద్దులు, చిన్న పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో బయటకు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమయంలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవన వెంట కౌన్సిలర్లు, మున్సిఫల్ సిబ్బంది తదితరులున్నారు.

## మహిళా సంఘాలకు ముద్ర లోన్ ఇవ్వడానికి బ్యాంక్ లు సిద్ధం

**నర్సాపూర్, జులై 27.ప్రభాతవార్త:** ఐకెపి అధ్వర్యంలో నడుస్తున్న మమిళా సంఘాలకు బ్యాంక్ రుణాలతో పాటు అదనంగా ముద్ర లోన్ లు ఇవ్వడానికి బ్యాంక్ లు సిద్దంగా ఉన్నాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం ప్రపుల్లాకు మార్ అన్నారు. గురువారం మండల సమాఖ్య కార్యాలయంలోస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సాపూర్ శాఖ అధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం ప్రపుల్లా కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల రుణాలు, రైతు రుణాల్లో ఈ బ్రాంచ్ గణనీయమైన ప్రగతిని సాధించిందని కొనియాడారు. రైతురుణాల రెన్యువల్‌లో గత మూడేళ్లలో మంచి ప్రగతిని సాధించినట్లు తెలిపారు. అనంతరం రీజినల్ మేనేజర్ అరుణజ్యోతి మాట్లాడుతూ మహిళా సంఘాల రుణాల రికవరీ శాతం చాల బాగుందని ప్రశంసించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం ప్రపుల్లాకుమార్, ఆర్ఎం అరుణజ్యోతి, చీఫ్ మేనేజర్ కె.ఎస్ రావు, సునిల్ గాంధీ, ఫీల్డ్ ఆఫిసర్ రాజేశ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకట నర్సింగరావు, నర్సాపూర్ ,కౌడిపల్లి ఏపిఎం లు మార్గం గౌరిశంకర్, సంగమేశ్వర్, సిసి లు ప్రవీణ, సిప లు పూజ, మంగ, కవిత, జ్యోతి, మహేశ్వరి ,అనురాదా, మాధవి, నాగరాణి, అకౌంటెంట్ మల్లేషం పాల్గొన్నారు.



రాయపోల్ మండలంలో భారీ వర్షానికి కూలిన ఇళ్లు

## రాయపోల్ మండల వ్యాప్తంగా భారీ వర్షం

**కూలుతున్న పురాతన ఇండ్లు**

**రాయపోల్, జూలై27 ప్రభాతవార్త :** రాయపోల్ మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా వర్షాలు కురవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ఇలా ఉంటే భారీ వర్షాలకు ఆయా గ్రామాల్లోని పురాతన ఇళ్లు కూలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాయపోల్ మండలంలో ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి పలు చర్యలు తీసుకుంటున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని అనాజిపూర్‌లో 3, రాంసాగర్‌లో 6, వడ్డేపల్లిలో 1, బేగంపేటలో 1, అరెపల్లిలో 1 ఇండ్లు కూలిపోయినట్లు రాయపోల్ రెవెన్యూ అధికారులు వెల్లడించారు. పాత ఇండ్లు ఉన్న వారు పలు జాగ్రతలు పాటించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు,నోట్ బుక్‌లు పంపిణీ



పెన్నులు, నోట్ బుక్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

**చేర్యాల, జూలై 27, ప్రభాతవార్త :** కురుమ సంఘం నాయకులు విద్యాశాఖ పార్లమెంటరీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే బట్కిరి కృష్ణ 3వ వర్ధంతి సందర్బంగా కురుమ యువ చైతన్య సమితి సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో స్థానిక గౌతమి గురుకుల ఎస్సీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్‌లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కేవైసిఎస్ రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ, మండలాధ్యక్షుడు అందె అశోక్, నాయకులు ఒగ్గురాజు, పాఠశాల ప్రిన్సిపల్ రామగల్ల అంజయ్య, కురుమ సంఘం నాయకులు నంగి కనకయ్య, ఈరి భూమయ్య, విద్యార్థి సంఘం నాయకుడు బంగారు ప్రేమ్ కుమార్, మల్లేశం, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీలో మోడీ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



మోడీ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**జోగిపేట, జులై27, ప్రభాతవార్త:** కిసాన సమ్మాన్ నిధి మరో విడతను రైతుల ఖాతాలలో జమ చేయటంతోపాటు కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేస్తున్న సంధర్భంగా జోగిపేటలో మన గ్రోమోర్ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కార్యక్రమాన్ని టీవీలలో వీక్షించారు. ఈ సందర్భంంగా రైతులకు నరేంద్రమోడీ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, యూరియా, డిపిఏ తదితరాలను ఏరియా మేనేజర్ సురేష్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సయ్యసాయి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, మండల అధ్యక్షులు నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుమన్, బిజెపి నాయకులు అర్జున్, శివశంకర్, అజిత్ పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలి

**జోగిపేట, జులై27, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అందోలు-జోగిపేట మున్సిపల్ కమీషనర్ తిరుపతి, చైర్మెన్ గూడెం మల్లయ్యలు పలు వార్డులలో పర్యటించారు. గురువారంనాడు పట్టణంలో10,11, 12, 13 వార్డులలో పర్యటించి శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లను పరిశీలించారు. పదవ వార్డులో రెండు కూలిపోయిన ఇండ్లను వారు పరిశీలించారు. కూలిపోయే దశలో ఉన్న ఇండ్లలో ఉండేవారు వెంటనే వాటిని ఖాళీ చేయాలని, ఒకవేళ వేరే ఇండ్లలోకి వెళ్లే పరిస్థితి లేనివారు పునరావాస కేంద్రాలకు రావాలని తెలిపారు. భారీ వర్షాల సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రైతుబీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జోగిపేట వ్యవసాయశాఖ ఏడిఏ అరుణ**

**జోగిపేట, జులై27, ప్రభాతవార్త:** ప్రస్తుత సంవత్సరానికి రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోనివారు ఆగస్టు 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అందోలు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అరుణ అన్నారు. గురువారంనాడు ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐదు ఎకరాల్లోపు రైతులు ఈ బీమాకు అర్హులని ఆమె పేర్కొన్నారు. ఇందుకోసం రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్సులతోపాటు రెండు ఫోటోలతో తమ కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలన్నారు. జోగిపేట డివిజన్ పరిధిలో 17608 మంది రైతులు బీమా అర్హులని, ఇప్పటికి ఇంకా 14404 మంది రైతులు ఇంకా దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఇంకా సమయం ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## సంగుపేటలో పంటపొలాల పర్యవేక్షణ

ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రైతులు అప్రమత్తంగా ఉండటంతోపాటు పంటపొలాల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకవాలని జోగిపేట వ్యవసాయశాఖ ఏడిఏ అరుణ సూచించారు. గురువారంనాడు మండల పరిధిలోని సంగుపేటలో పలు పంటలను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పంటపొలాల్లో నీళ్లు లేకుండా చూడాలని, మురుగనీరు బయటకు పోయే ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు ఇలానే కురిస్తే ఎలాంటి మందులు పిచికారి చేయకూడదన్నారు. వర్షాలు తగ్గాక మొక్క ఎదుగుదలకు యూరియా, పొటాస్ వేసుకోవాలన్నారు. అధికవర్షాల వల్ల గడ్డిజాతి కలుపు మొక్కలు ఎక్కువగా పెరుగుతాయని, అధిక తేమ వల్ల తెగుళ్లు సోకే అవకాశం ఉందన్నారు. వీటి నివారణకు తమ సూచనలు పాటించాలన్నారు. పంట పొలాల వద్ద సెల్‌ఫోన్లు వాడకూడదని, వీటి సిగ్నల్స్ వల్ల పిడుగు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

## రైతులు విత్తనశుద్ధి చేసుకోవాలి

**మర్కుక్, జులై 27 (ప్రభాతవార్త):** రైతులు విత్తనశుద్ధి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ అధికారిణి సునీత అన్నారు. గురువారం మండల పరిధిలోని పాతూరు గ్రామంలో రైతులకు విత్తనశుద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల్లో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఎలా సాధించాలో రైతులకు వివరంగా తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పొలంబడి కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అరుణనర్సింలుతో కలిసి ప్రారంభించారు. ఏఈఓ రజినికాంత్, ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి సౌమ్య, రైతులు కనకయ్య, నవీన్, కుమార్, శ్రీను, రైతులు పాల్గొన్నారు.



వర్షానికి కూలిన ఇంటి గోడలను పరిశీలిస్తున్న ఎంపిటి శ్రీకాంత్ గౌడ్

## కూలిన గోడలను పరిశీలించిన ఎంపిపి

**పుల్కల్, జులై 27, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో పాత ఇండ్లతో పాటు పాఠశాల భవనాలను గురువారం ఎంపిటి శ్రీకాంత్ గౌడ్ పరిశీలించారు. చోటకూరు మండల కేంద్రంలో వర్షానికి కూలిపోయిన ఇంటి గోడలను పరిశీలించారు. గ్రామంలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి సందీప్‌గౌడ్‌లతో కలిసి వీది వీదిని పరిశీలించి వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వివరించారు. గ్రామంలోని వైకుంఠదాం, డంప్ యార్డు, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. గ్రామంలోని మురుగు కాల్వలు పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. మంచినీటి సరఫరాలో ఎక్కడ లీకేజీలు ఉండకుండా చూసుకోవాలని వివరించారు.

## భారీ వర్షాలకు నీట మునిగిన పంటలు

**లబోదిబో మంటున్న రైతన్నలు**



చౌటకూరులో భారీ వర్షాలకు నీట మునిగిన పత్తి పంట

**చౌటకూరు, జులై 27, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగు చేసుకుంటున్న పంటలు నీటిపాలవుతున్నాయి. రతులు సాగు చేస్తున్న పత్తి పంట నీటమునగిపోవడంతో రైతులు కన్నీరు కారుస్తున్నారు. పత్తి పంట సాగుకు బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుని సాగు చేసుకున్నామని, పంటలు నీటిపాలుకావడంతో తమ పరిస్థితి ఏమిటని రైతులు మదనపడుతున్నారు. ప్రభుత్వం స్పందించి నీట మునిగిన పంటలకు పరిహారం అందించి రైతులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందని రైతులు సూచిస్తున్నారు.

## బురద మయంగా ఉత్తరపల్లి గ్రామం

**-ప్రయాణానికి ప్రజలకు తప్పని పాట్లు**



ఉత్తరపల్లిలో బురదమయంగా మారిన ప్రధాన దారి

**కంది, జులై 27, ప్రభాతవార్త:** మండలంలోని ఉత్తరపల్లి గ్రామం ఇటీవల కురుస్తున్న వర్షాలతో బురధమయంగా మారిపోయింది. గ్రామంల వేయి మందికి పైగా జనాభా నివాసం ఉంటున్నా గ్రామంలో సరైన సదుపాయాలు లేకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బురదలో నుంచే పాఠశాలకు పోయే దుస్థితి నెలకొంది. గ్రామం నుంచి పక్క గ్రామాలకు, మండల కేంద్రానికి వెళ్లాలన్నా రోడ్డు బురధమయంగా ఉండటంతో ప్రజలు ప్రయాణానికి పాట్లు పడక తప్పడం లేదు. బంగారు తెలంగాణ అంటున్న ప్రభుత్వ పాలకులకు ఉత్తరపల్లి గ్రామం దుస్థితి కానరావడం లేదా అని గ్రామస్థులు ప్రశ్ని స్తున్నారు. పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో రోడ్డు సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామస్థులు వినతి చేస్తున్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బోర్గి బిఆర్ఎస్ నేతలు

**కంగ్టి, జులై 27, ప్రభాతవార్త:** విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డిని మండలంలోని బోర్గి గ్రామ బిఆర్ఎస్ నేతలు గురువారం ఘనంగా సన్మానించారు. విదేశీ పర్యటన వివరాలను నాయకులు ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా గ్రామ సర్పంచ్ గజానంద్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆరోగ్య చికిత్స కోసం 45వేల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందచేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ జడ్పీటిసి సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ పాటిల్, నాయకులు అబ్రహం, మనోజ్, భూమప్ప, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు తూము ఓపెన్

**మునిపల్లి, జులై 27, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైన మునిపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు నిండిపోవడంతో గురువారం అధికారులు చెరువు తూమును ఓపెన్ చేశారు. గ్రామ సర్పంచ్ సూచనల మేరకు డిప్యూటీ తహసీల్దార్, ఇరిగేషన్ ఏఈలు సర్పంచ్‌తో కలిసి చెరువు తూమును ఓపెన్ చేశారు.

## చెరువును సందర్శించిన అధికారులు

**మనూర్, జులై 27, ప్రభాతవార్త:** మండలంలోని కలబ్‌గూర్ చెరువును గురువారం ఇరిగేషన్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ జలంధర్, ఏ జగత్ ప్రభ, తహసీల్దార్ తారాసింగ్, ఎంపిడిఓ షాజులొద్దిన్, ఎస్ఐ మూడు అంబ్రయ్య, సర్పంచ్ మస్తాన్‌రావులు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వర్షాలతో ఏదైని సమస్యల ఉత్పన్నమైతే వెంటనే అధికారులు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## చెరువులో పడి యువకుడి మృతి

**సంగారెడ్డి టౌన్, జులై 27, ప్రభాతవార్త:** మేతమేసుకుంటూ చెరువులోకి దిగిన గేదెలను చెరువు బయటకు పంపే తరిమే క్రమంలో ప్రమాదావశాస్తు ఓ యవకుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన చిద్రుప్ప గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎసై కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చిద్రుప్ప గ్రామానికి చెందిన శివగొల్ల క్రిష్ణ (30) బుధవారం గేదెలను మేపేందుకు గ్రామ శివారులోని పెద్ద చెరువు వద్దకు వెళ్లాడన్నారు. మేత మేస్తూ గేదెలు పెద్ద చెరువులోకి దిగడంతో గేదెలను చెరువు నుంచి బయటకు వచ్చేలా క్రిష్ణ చెరువులోకి దిగి గేదెలను తరిమే క్రమంలో ప్రమాదావశాస్తు క్రిష్ణ చెరువులో పడి మృత్యువాత పడ్డాడన్నారు. బుధవారం రాత్రికి ఎంతకూ క్రిష్ణ ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం అనుమానంతో చెరువులో వెతకగా క్రిష్ణశవం కానవచ్చిందన్నారు. మృతుడి భార్య శివగొల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## కూలిన ఇళ్లను పరిశీలించిన అభిషేక్ శెట్కార్

**నారాయణఖేడ్, జులై 27 ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా ఏడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గురువారం పలు ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. నారాయణఖేడ్‌జంట గ్రామమైన మంగల్‌పేటలోని రెండో వార్డులో కౌన్సిలర్ స్వప్న అభిషేక్ శెట్కార్ రెండవ వార్డులో వర్షం కురిసిన ఇంటింటికి తిరుగుతూ ప్రజలు పడుతున్నా ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు గృహాలు పాక్షికంగా కూలడంతో వాటిని పరిశీలించారు. ప్రజలు అవసరాల నిమిత్తం సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించడంతో ఇళ్లలోకి చేరడం లేదన్నారు. చిన్న పిల్లలకు వారి తల్లిదండ్రులు బయటకు వెళ్లనియకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**మిరుదొడ్డి, జులై 27, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున వర్షాలకు మండలంలోని కూడవెల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తూ అన్ని చెక్ డ్యాంలను దాటుకుంటూ ఎగువ మానేరు వైపుకు దూసుకెళ్తుంది. గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మిరుదొడ్డి పెద్దచెరువు నిండి నాగయ్య వాగు ప్రవహిస్తుంది. కూడవెల్లి వాగు ప్రవహిస్తుండడంతో అల్వాల-మెట్టు, సిద్దిపేట రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముందుజాగ్రత్త చర్యగా రోడ్డుపై సర్పంచ్ కిష్టయ్య, మిరుదొడ్డి పోలీసులు,గ్రామస్తులు రోడ్డు బ్రిడ్జిపై ఇరువైపులా బారికెడ్లను ఏర్పాటు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్లలో నేండాలని రెవెన్యూ అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు. కాగా అల్వాల బ్రిడ్జిని సిద్దిపేట సీపీ శ్వేత పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**బెజ్జంకిలో..**

బెజ్జంకి మండలంలో భారీ వర్షాల మూలంగా జనజీవనం స్తంభించిపోతుంది. గురువారం ఎకదాటిగా కురిసిన కుండపోత వర్షానికి మండల వ్యాప్తంగా చెరువులు, కుంటలు అలుగు పారుతున్నాయి. మండల పరిధిలోని తోటపల్లి అన్‌లైన్ రిజర్వాయర్‌కు వరద తాకిడి ఎక్కువ కావడంతో మత్తడి పడుతూ అహ్లాదకరంగా మారింది. రోడ్లపై నీరు ప్రవహిస్తుండడంతో అటు కరీంనగర్ ఇటు సిద్దిపేట జిల్లా కేంద్రాలకు అనుసంధానంగా ఉన్న ప్రధాన రోడ్డుపై బెజ్జంకి క్రాసింగ్ వద్ద గల ఈదులవాగు, సిద్దిపేటకు వెళ్లే మార్గంలో పోతారం గ్రామం వద్ద గల కల్వర్టుల నుంచ రోడ్డుపై నీరు ప్రవహిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రవీణ్‌రాజు, ఎంపిడిఓ దమ్మని రాము, బెజ్జంకి క్రాసింగ్, పోతారం, కల్లేపల్లి గ్రామాల్లోని కల్వర్టులను పరిశీలించి వాహనాదారులను దారి మళ్లించారు. అలాగే మండలంలో పోతారం అనుబంధ గ్రామమైన లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బోనగిరి రమేష్‌ల ఇళ్లు గోడలు కూలడంతో పాక్షికంగా ధ్వంసమైంది.

**నంగునూర్‌లో..**

గత నాలుగైదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని అక్కనపల్లి ఖాతా, ఘనాపూర్ చెక్ డ్యాంలు పూర్తిగా నిండి అక్కనపల్లి పెద్దవాగు వద్ద ఉధృతంగా ప్రవహించడంతో ప్రమాదకర స్థాయిలో వెళ్తుంది. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని చెరువులు పూర్తిస్థాయిలో నిండి నిండుకుండలా మారాయి.



జాబ్ మేళాకు హాజర్వాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న ఆత్మకూర్ నాగేష్ దృశ్యం

## చింత ప్రభాకర్‌ను ఆహ్వానించిన నాగేశ్

**సదాశివపేట, జులై 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 31వ తారీఖున ఆత్మకూర్ నాగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరుకావాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ను ఆత్మకూర్ నాగేష్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూర్ నాగేశ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ నాగేష్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ కన్వెన్షన్ సెంటర్‌లో జులై 31న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆజబ్ మేళా కొనసాగతుందన్నారు. మేళాలో వందకు పైగా సాఫ్ట్ వేర్, ఇతర రాంగాల సంస్థలు పాల్గొంటాయని, 2వేలకు పైగా అభ్యర్థులను ఆయా రంగాల వారు ఎంపిక చేసుకుంటారన్నారు. 10వ తరగతి నుంచి పీజి విద్యను అందుకున్న అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని వివరించారు. రిజిస్ట్రేషన్ కొరకు 8686831000ని సంప్రదించాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆత్మకూర్ నాగేష్ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సంగారెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్ ప్రభుగౌడ్, కంది మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మదుసూధన్‌రెడ్డి, కౌన్సిలర్ వాని శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షంతో చల్మేడ-నిజాంపేట రహదారి మూసివేత

**నిజాంపేట, జులై27 ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగు పోస్తున్నాయి. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రం నుండి చల్మేడకు వెళ్లే రహదారిలో బ్రిడ్జిపై నుండి సాయి చెరువు అలుగు దూకడంతో రెండు గ్రామాలకు రాకపోకలు రద్దయ్యాయి. ఈ సందర్భంగా నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి బ్రిడ్జి వద్దకు చేరుకొని రోడ్డుకు ఇరువైపులా కంచను ఏర్పాటు చేసి వరద తగ్గేంత వరకు ప్రజలు ఎవరూ ఈ మార్గం గుండా ప్రయాణించవద్దని సూచించారు. విపత్కర పరిస్థితుల్లో 100 కు కాల్ చేయాలన్నారు.

## త్వరలో కేటీఆర్‌ను కలవనున్న బీసీ వాదం అఖిల పక్ష పార్టీల నేతలు

**శివ్వంపేట, జులై27 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల దృష్ట్యా బీసీ వాదంతో 3 ఎంపీ స్థానాలు, 60 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలనే లక్ష్యంతో బీసీ సంఘంలో ఉన్న అఖిల పార్టీల నేతలు ఆగస్టు 1, 2వ తేదీలలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కలవనున్నట్లు తెలుస్తుంది. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల ఎల్‌బీనగర్‌లో బీసీ సంఘం ప్లీనరీ సమావేశం పెద్దఎత్తున నిర్వహించిన విషయం తెలసిందే. అందులో భాగంగా 3 ఎంపీ స్థానాలు, 60 అసెంబ్లీ స్థానాలు బీసీ వర్గాల అభ్యర్థులకే కేటాయించాలని తీర్మాణం కూడా చేయడం జరిగింది. అందులో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గం నుండి బీసీ వర్గం తరపున మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణకు నర్సాపూర్ స్థానాన్ని కేటాయించాలని రాష్ట్రంలోని బీసీ వాదులంతా మొత్తం కలిసి ఏకగ్రీవ తీర్మాణం చేసింది. ఏది ఏమైనా బీసీల ముద్దుబిడ్డ శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణకు రానున్న ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ వస్తే బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగడం ఖాయమని, బీసీ వర్గానికి చెందిన అఖిలపక్ష నాయకులు కూడా తామే ఎమ్మెల్యే అభ్యర్థిగా హరికృష్ణను నిలబెట్టి గెలిపించుకోవడం ఖాయమని నియోజకవర్గంలోని బీసీ వాదులందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గౌతోజిగూడ సర్పంచికి ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, జులై27 ప్రభాతవార్త:** గౌతోజిగూడ సర్పంచి వెంకటేశ్వర్లు గత కొంత కాలంలో అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సోదరభావంతో ఆ గ్రామానికి వెళ్లి అక్కడి సర్పంచి బొడ్డు వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పరామర్శించి అప్పటికప్పుడే 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఆరోగ్యం గురించి తెలుసుకొని అవసరమైతే మరింత సహాయం అందిస్తానని మహేష్‌గుప్త భరోసా కల్పించారు. నిరంతరం ప్రజా సేవా కోసం శ్రమించే యవ సర్పంచి అనారోగ్యానికి గురికావడం బాధాకరమని మహేష్‌గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. ఆదపలో ఉన్న ఎవరైనా తనకు తెలిస్తే తప్పకుండా తనకు తోచిన విధంగా సహాయం అందజేస్తానని ఆయన అన్నారు. మహేష్‌గుప్త వెంట ఎంపీటీసీ సభ్యులు శ్రీలత ఆనంద్, మంచ శ్రీరాం, పార్టీ అధ్యక్షులు బొల్లబోయిన నర్సింలు, గాంధీ, అశోక్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కిషన్ సాగర్ చెరువును పరిశీలించిన కలెక్టర్



కిషన్‌సాగర్ చెరువును పరిశీలించేందుకు వెళుతున్న కలెక్టర్ శరత్

**కంది, జులై 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామ శివారులోని కిషన్ సాగర్ చెరువును గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొంగిబొర్లుతున్న చెరువులు, వాగులు, నదుల వంక ప్రజలు వెళ్లకుండా ఉండాలని, విద్యుత్ పట్ల ప్రజలు జాగ్రత్తతో మసులుకోవాలని సూచించారు. వర్షాల వల్ల సమస్యలు వస్తే వెంటనే తమ దగ్గరలోని అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార విజయలక్ష్మి, సర్పంచ్ విమల వీరేశం, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## మసీదుల్లో కొలువుదీరిన పీర్లు

**సిర్గాపూర్, జులై 27 ప్రభాతవార్త:** మొహరం పండుగను పురస్కరించుకుని సిర్గాపూర్ మండ లపరిధిలోని ఆయా గ్రామాల్లోని పీర్లను ఏర్పాటు చేశారు. వారం పాటు వివిధ గ్రామాల్లో పీర్ల చావిడీల దగ్గర హిందూ ముస్లీంలు కలిసి మెలసి భక్తి శ్రద్దలతో అలైబలై జరుపుకుని మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారం రోజుల తర్వాత గ్రామ శివారులో భక్తుల మధ్య పీర్లను చేయడంతో మొహరం పండుగ వేడుకలు ముగుస్తాయి.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, జులై27 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావును రాష్ట్ర సచివాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో పాటు శివ్వంపేట మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అపాయింట్‌మెంట్ ఇవ్వడం సంతోషంగా ఉందని ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతుల ఆనందం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎలా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. శివ్వంపేట మడలంలోని మరోసారి పర్యటిస్తానని వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేస్తున్న శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు, యువ నాయకులు వై. రమణాగౌడ్‌ను సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. రమణ బాగున్నావా అని సీఎం కేసీఆర్ ప్రత్యేకగా పలకరించి కరచాలనం అందించడం జరిగింది. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తున్న తీనార్మర్ మల్లన్న

**శివ్వంపేట, జులై27 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోనే కాదు.. ప్రతి మండలంలో కూడా ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని క్యూ న్యూస్ అధినేత తీనార్మర్ మల్లన్న అన్నారు. శివ్వంపేట మండల కేంద్రంలో బిజిలీపురం రమణ ఆధ్వర్యంలో నూతనంగా 7200 కార్యాలయాన్ని తీన్మార్ మల్లన్న తన టీమ్ సభ్యులతో కలిసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, వైద్యం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో 40 శాతం నిధులు కేటాయించేలా మనమందరం కృషి చేద్దామని సూచించారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న మేడ్చల్ నియోజవకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్నానని, అక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు యుద్ధమే నడుస్తుందని, ప్రైవేట్ విద్యా సంస్థలైన నారాయణ, శ్రీ చైతన్య సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నామని, అది ఖచ్చితంగా చేసి తీరుతామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బిజిలిపురం రమణ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న నగదు ప్రోత్సాహం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు కమలయ్యగారి సురేష్, పుల్లయ్యగారి నాగరాజు, ఆరవింద్, వజ్ర సురేష్, ముద్దగల్ల నవీన్, కమలయ్యగారి రవి, గౌడిగూడెం ప్రభు తదితరులు ఉన్నారు.

## అక్కమ్మపల్లిలో వంతెన తెగడంతో రాక పోకలకు అంతరాయం

**వెల్దుర్తి, జులై27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామరంచ గ్రామ పంచాయితీ పరిధిలోని అక్కమ్మపల్లిలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామంలోని పెద్దమ్మ చెరువు నిండి అలులు భారీగా పారడంతో అట్టి నీరు గ్రామం నుండి వెళ్లగా అక్కడ ఉన్న వంతెన తెగిపోయి గ్రామంలోకి రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ విషయాన్ని గ్రామస్థులు అధికారులకు తెలపడంతో గురువారం స్థానిక తహశీల్దార్ నాగవర్ధన్, ఇరిగేషన్ డీఈ, ఇరిగేషన్ ఏఈ కవితలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. గత పది రోజులు కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, హల్దీ ప్రాజెక్టు, చెక్‌డ్యాంలు పొంగిపొర్లుతున్నాయి. అలాగే గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లు కూలిపోతున్నాయి. కాగా అధికారులు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకూదని హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ వర్షం కురుస్తుండటంతో జన జీవనం స్తంభించింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో నాట్లు వేయడానికి ఇబ్బందికరంగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం ఇలాగే కొనసాగితే ఇబ్బందులు తప్పవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సిద్దిపేట 'రుతుప్రేమ' చైతన్యం

**కర్ణాటక రాష్ట్రంలో యాద్గిర్, రాయచూర్ జిల్లాలో రుతుప్రేమ అమలుకు ప్రణాళికలు**



సిద్దిపేటలో రుతుప్రేమపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అతివ ఆరోగ్యం..అవని రక్షణకు సిద్దిపేటలో రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేపట్టిన 'రుతుప్రేమ' కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది. స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేటే లక్ష్యంగా మహిళ ఆరోగ్యం, పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ చేపట్టిన రుతు ప్రేమ ఎంతో మంది మహిళల ఆరోగ్య చైతన్యం చేసేందుకు దోహదం చేస్తుంది. మంత్రి హరీష్‌రావు సిద్దిపేటలో విన్నూత్నంగా చేపట్టిన రుతు ప్రేమ చైతన్యం ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. సిద్దిపేట 'రుతుప్రేమ' చైతన్యం కర్ణాటకలో అమలు సిద్దిపేటలో చేపట్టిన రుతుప్రేమ చైతన్యం కర్ణాటక రాష్ట్రంలోని రెండు జిల్లాలో అమలు చేయడానికి అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు సమాచారం. సిద్దిపేటలో జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేసి ప్రస్తుత పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ముజామిల్‌ఖాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అక్కడి అధికారులకు వివరించారు. అ రాష్ట్రంలో అమలు చేసేందుకు యూనిసెఫ్, అర్డీసీఅర్ కమిషనర్ ముందుకు రావడం సిద్దిపేట ప్రాంతానికి గర్వకారణం. ఈ మేరకు కర్ణాటక రాష్ట్రంలోని యద్గిర్, రాయచూర్ జిల్లాలో రుతుప్రేమ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.

**మహిళలు, యువతలకు అవగాహన**

సిద్దిపేట నియోజవర్గంలో ఇప్పటికే మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు మహిళలు, యువతులకు పెద్ద యెత్తున అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పర్యావరణవేత్త డాక్టర్ శాంతి, సీపీ శ్వేత, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, జిల్లా అధికార యంత్రాంగం శానిటరీ ప్యాడ్స్ వద్దు మెన్స్ట్రువల్ కప్స్ ముద్దు నినాదంతో రైతుప్రేమపై అవగాహన కల్పిస్తున్నారు. సిద్దిపేట మున్సిపాలిటీలోని 14 వార్డులలో నియోజకవర్గ పరిధిలోని 57 గ్రామాల్లో అవగాహన కల్పించి 24 వేల 356 మెన్స్ట్రువల్ కప్పులు, 11 వేల 86 క్లాత్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.

## ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ సిర్గాపూర్,జులై 27 ప్రభాతవార్త:** భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచించారు. గత నాలుగు రోజుల నుంచి ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు , ప్రాజెక్టులు , వాగులు, చెరువుల్లో భారీ వరద నీరు చేరడంతో పరిసరాల ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని కొరారు. శిథిలవస్థలో ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీలు కాల్వలు, చెరువులు, వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఇనుప తంబాలు పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు.పరిసర ప్రాంతాల ప్రజలు, మత్యకారులు ప్రాజెక్టు దగ్గరికి వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని అన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మేదపల్ల ప్రజలకు సర్పంచ్, కార్యదర్శి**

**ఝరాసంగం, జులై 27, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని మేదపల్లి గ్రామ సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్, పంచాయితీ కార్యదర్శి కాంచన రాథోడ్‌లు సూచించారు. గురువారం గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్య దర్శులు గ్రామంలోని పురాతన ఇండ్లను పరిశీలించి ప్రజలు పలు సూచనలు చేశారు. చిన్నారులు ఆటలాడుకుంటున్న తరుణంలో విద్యుత్ స్థంబాలకు దూరంగా ఉండాలని, రైతులు విద్యుత్ మోటార్లను, కరెంటు స్థంభాలను తడి చేతులతో ముట్టుకోకూడదన్నారు. యువకులు వాగుల వద్దకు పోకుండా ఉండాలన్నారు. అత్యవసర సమయాల్లో తమను సంప్రదించాలని, తగు సహాయం అందిస్తామని సర్పంచ్, పంచాయితీ కార్యదర్శిలు పేర్కొన్నారు.

## పొంగిపొర్లుతున్న ప్యాలారం వాగు

**-నిలిచిపోయిన రాకపోకాలు**

**ఝరాసంగం, జులై 27, ప్రభాతవార్త:** మండలంలోని ప్యాలవరం వాగు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పొంగి పొర్లుతోంది. గ్రామం నుంచి ఇతర గ్రామాలకు, ఇతర గ్రామాల నుంచి ప్యాలారంకు వచ్చే పరిస్థితి లేక రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. గ్రామస్థులు తమ ఇండ్ల బయటకు రావద్దని అధికారులు, పాలకులు సూచిస్తున్నారు. ప్యాలారం గ్రామానికి తప్పని పరిస్థితిలో రావాలంటే దేవరంపల్లి నుంచి రావాలని గ్రామ సర్పంచ్ సంజీవమ్మ మాణయ్య, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, ఎంపిడిఓ సుజాతలు, పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్‌లు సూచించారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 27,ప్రభాతవార్త:**

ఎడతెరిలేకుండా కురుస్తున్న వర్షాలవల్ల నిరాశ్రులయ్యే వారిసౌకర్యార్థం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టిఎన్జీఓభవనం,రెవెన్యూగెస్టు హౌజ్ రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈకేంద్రాలను జిల్లా ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. పునరావాసకేంద్రాలలో అవసరమైన అన్ని వసతి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సుజాతను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో పునరావాసం కేంద్రాలకు తరలించే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలని ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

## విద్యార్థులను శక్తివంతం చేయడానికి నైపుణ్యవిద్యా దోహదం

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 27,ప్రభాతవార్త:**

వేగంగా అభివృద్ది చెందడానికి ప్రపంచంలో మారతున్న సాంకేతిక నైపుణ్యం,విజ్ఞానం మరియు విలువలతో కూడిన విద్యార్థులను శక్తివంతం చేయడానికి నైపుణ్య ఆద్యాపకుల వేదిక దోహదపడు తుందని ఐఐటిహైదరాబద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి అన్నారు. గురువారం స్థానిక ఐఐటిహైదరాబాద్‌లో దేశంలోని 29 ఐఐటిలు, 32ఎన్‌ఐటిల డీన్(విద్యావేత్తలు)లతో కాన్‌క్లేవ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వాగతోపన్యాసంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి మాట్లాడుతూ భానతీయ టెక్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్ యొక్క భవిష్యత్తును రుపొందించడానికి వినూత్న ,స్థిరమైన పరిష్కారాలను కోరుతూ తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని ఆయన కోరారు.

## చెరువును పరిశీలిస్తున్న చైర్మెన్,అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 27,ప్రభాతవార్త:**

ఎడతెరిపులేకుండా కురుస్తున్న వర్షాలతో సంగారెడ్డి మండలలోని చెరువులు,కుంటలు పొంగి పోర్లుతున్నాయి. అతివృష్టివల్ల కొన్ని చోట్ల చేలలోవేసిన వంటలు నీటమునిగాయి.నిండిన చెరువులు,కుంటల పరిస్థిని తెలుసుకునేందుకు ఇరిగేషన్ అధికారులు పర్యటిస్తున్నారు. అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.దీనితో పాటు సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని కాలనీలలో వర్షంనీరు చేరకుండా సంబందిత అధికారులు దృష్టిసారించారు.ప్రజలకు ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.ప్రజల ఇబ్బందులు ఎదురైనప్పుడు అధికారులకు సమస్యను తెలియజేయడానికి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటుచేసి పోన్ అందుబాటులో ఉంచారు. మున్సిపల్ పరిధిలో తక్షణ చర్యల నిమిత్తం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గురువారం మున్సిపల్ చైర్మేన్ బొంగుల విజయలక్ష్మి,కమీసనర్ సుజాత,డిప్యూటి ఇఇ ఇంతీయాజ్,ఆర్ఐ సూర్యప్రకాష్ ఇతర అధికారులు సంగారెడ్డి సమీపంలోని మహబూబ్‌సాగర్ చెరువుకట్టను పరిశీలించారు.

## సిరిపురం చెరువును పరిశీలిస్తున్న అధికారులు

**హత్నూర జులై 27: ప్రభాతవార్త:** ఎడతెరిపులేకుండా కురుస్తున్న వర్షాలతో హత్నూర మండలలోని చెరువులు,కుంటలు పొంగి పొర్లుతున్నాయి.పలుచోట్ల చెరువులు అలుగుపారుతున్నాయి. గురువారం రెవెన్యూ,పంచాయతీరాజ్, ఇరిగేషన్‌శాఖల అధికారులు హత్నూర మండలం సరిపురం గ్రామం పరిధిలోని చెరువులను,కుంటలను పరిశీలించారు. హత్నూర తహసిల్దార్ పద్మావతి,స్థానిక సర్పంచ్ మచ్చ విజయలక్ష్మినరేందర్, ఎంపిడిఓ శారదదేవి,ఇరిగేషన్ డిఇఇ రవికు మార్,ఎఇఇ భూపుత్రలతో కలిసి చెరవులను పరిశీలించారు. పర్షం తీవ్రతతో వస్తున్ననీటి ప్రభావంతో కట్టలకు గల ప్రమాదలను పరిశీలించారు. చెరువులు, కుంటలు నిండటంతో ప్రమాదాలు జరుగకుండా తీసుకుంటున్న అవసరమైన చర్యల గురించి ఇరిగేషన్ అధికారులు హత్నూర తహసిల్దార్ పద్మావతికి వివరించారు. అతివృష్టివల్ల మండలంలో పలుగ్రామాలలో ఇండ్లు కూలీపోయాయి.బోర్పట్ల గ్రామంలో వేసిన టామట పంటవర్షంనీటితో మునిగిందని రైతు తెలిపారు.

## సింగూరు ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్



సింగూరు ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్ దృశ్యం

**పుల్కల్, జులై 27, ప్రభాతవార్త:** నీటి పారుదల శాఖ అధికారులు, జిల్లా ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. గురువారం సింగూరు ప్రాజెక్టుకు చేరుకుని ప్రాజెక్టులోకి వచ్చిన నీటి వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసే క్రమంలో ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో టాం టాం చేయించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నీటి పారుదల శాఖ సీఈ అజయ్‌కుమార్ ఎస్ఈ మురళీధర్ తదితరులు ఉన్నారు.

**అన్‌సెక్యూర్డ్ వ్యాపార రుణాలను అందిస్తోన్న గోద్రేజ్ క్యాపిటల్**

గోద్రెజ్ గ్రూప్ యొక్క ఆర్థిక సేవల విభాగం అయిన గోద్రెజ్ క్యాపిటల్ సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అన్‌సెక్యూర్డ్ బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు ప్రకటించింది.ఈ వ్యాపారాలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ గోద్రెజ్ క్యాపిటల్ వినూత్నమైన మరియు సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలను అందించడం ద్వారా నగదు ప్రవాహ నిర్వహణ యొక్కవారీ ప్రత్యేక అవసరాలను తీర్చే ఫైనాన్సింగ్ ఎంపికలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.